క్లుప్తంగా

జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపిక



పీడీ తేజేంద్ర

వేంపల్లె : స్థానిక వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న తేజేంద్ర జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు షూటింగ్ బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నిత్య పూజయ్య తెలిపారు. గతనెలలో జరిగిన రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలలో తేజేంద్ర ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడంపట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈనెల 4, 5 తేదీలలో అమరావతిలో జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలు జరగనున్నాయని.. ఈ పోటీలలో పీడీ తేజేంద్ర ఆంధ్ర జట్టు తరపున పాల్గొంటారన్నారు.

శనగల కొనుగోలు కేంద్రం పరిశీలన



శనగల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న మండలవ్యవసాయ అధికారి అరుణ

కొండాపురం : మండల పరిధిలోని కె.సుగుమంచిపల్లె ఆర్‌బీకే పరిధిలో శనగగల కొనుగోలు కేంద్రాన్ని శనివారం మండల వ్యవసాయ అధికారి అరుణ పరిశీలించి రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ.5335 ప్రకారం కొనుగోలు చేయాలని అలాగే తూకాలలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూడాలన్నారు.

లింగ నిర్ధారణ చట్టరీత్యానేరం

జమ్మలమడుగు రూరల్: పుట్టబోయే బిడ్డ ఆడ బిడ్డా, మగ బిడ్డా అని లింగ నిర్ధారణ చేయడం చట్టరీత్యా నేరమని మేడిదిన్నె ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి మహమ్మద్ హుస్సేన్ అన్నారు. శనివారం జమ్మలమడుగు పట్టణంలోని ప్రైవేట్ నర్సింగ్ హోమ్, స్కానింగ్ సెంటర్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగ నిర్ధారణ చేయడం, చేయించుకోవడం రెండూ తప్పేనన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సోము వెంకటరమణ, శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకోవాలి



విద్యార్థులు తయారు చేసిన నమూనాలను పరిశీలిస్తున్న ఎంఈఓ జాఫర్ సాదిక్

కమలాపురం : ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకోవాలని ఎంఈఓ జాఫర్ సాదిక్ తెలిపారు. శనివారం స్థానిక ప్రగతి హైస్కూల్‌లో నిర్వహించిన సైన్స్ ఫెస్ట్–2023ను ఆయన ప్రారంభించారు. విద్యార్థులు తయారు చేసిన పలు ప్రాజెక్ట్‌లను పరిశీలించారు. వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకోవాలన్నారు. అందుకు సైన్స్‌ఫెయిర్లు ఉపయోగ పడతాయన్నారు. పాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాలెపాడులో నాకా బందీ

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని మాలెపాడు గ్రామంలో శనివారం ఉదయం కలమల్ల పోలీస్‌స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో నాకాబందీ నిర్వహించినట్లు కలమల్ల ఎస్ఐ శివప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇరు వర్గాల వారి ఇళ్లతోపాటు ఇతరుల ఇళ్లలో కూడా సోదాలు చేసినట్లు తెలిపారు తర్వాత గ్రామ ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించారు.

ఎర్రగుంట్ల ..

ఎర్రగుంట్ల మున్సిపల్ పరిధిలో ప్రకాశ్‌నగర్ కాలనీలో ఎర్రగుంట్ల పట్టణ సీఐ మంజునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నాకా బందీ నిర్వహించారు.

7న లలితా పరమేశ్వరీ దేవి వార్షికోత్సవం

కమలాపురం: కమలాపురం–ఖాజీపేట ప్రధాన రహదారిలో పాగేరు నది ఒడ్డున వెలసిన త్రిలోక జనని శ్రీ లలితా పరమేశ్వరీ దేవి ఆలయ అష్టమ వార్షికోత్సవాన్ని మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకుడు లింగాల రుషీకేశవ శర్మ తెలిపారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

అర్చకులకు కూడా రైతు భరోసా

కడప కల్చరల్ : దేవాలయ అర్చకులకు కూడా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా సౌకర్యం కల్పించనుందని జిల్లా అర్చక పురోహిత సమాఖ్య అధ్యక్షులు విజయ్‌భట్టర్ తెలిపారు. జిల్లాలో దేవదాయశాఖ పరిధిలోగల దేవాలయాలలో వంశ పారంపర్య అర్చకునిగా సేవలు అందిస్తున్న అర్చకులకుగల ఇనాం భూములకు ప్రభుత్వం రైతు భరోసా వర్తింపజేస్తోందని ఆయన తెలిపారు. ఇంతవరకు తమ ఆధీనంలో ఉన్న భూములకు ఈ పథకం వర్తించకుంటే సంబంధిత అర్చకులు వెంటనే ఈ సౌకర్యం కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్చక సమాఖ్య ప్రతినిధులు లేదా దేవాలయ ఈఓల నుంచి అర్జీ ఫారాన్ని పొందవచ్చన్నారు.

జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూసను గెలిపించండి
- ఇంటింటి ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నాయకుల అభ్యర్థన

వేంపల్లె : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని జెడ్పీటీసీ రవి కుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్ర ఓబుళరెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు కోరారు. శనివారం వేంపల్లె పట్టణంలోని చింతలమడుగుపల్లె, రాజీవ్‌నగర్ కాలనీ ప్రాంతాలలో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి వారు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లోని పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి ఎమ్మెల్సీ ఎన్నికల్లో వెన్నపూస రవీంద్రారెడ్డికి ఓటు వేసి వేయించి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీగాయత్రి, డైరెక్టర్ సల్మా, ఎంపీటీసీలు పఠాన్ రహమతుల్లా, కటిక చంద్రశేఖర్, మణిగోపాల్ రెడ్డి, హబీబుల్లా తదితరులు పాల్గొన్నారు.

వెన్నపూసను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

తొండూరు : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు రవీంద్రారెడ్డి, సురేష్ రెడ్డిలు కోరారు. శనివారం సాయంత్రం మండలంలోని సైదాపురం, గుండ్లమడుగు, క్రిష్ణంగారిపల్లె, మడూరు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. సర్పంచ్‌లు ఆదర్శ ఓబుళరెడ్డి, భాస్కర్ రెడ్డి, గోపాల్, ఎంపీటీసీ విజయ్ శంకర్, కో.ఆప్షన్ మెంబర్ ప్రకాష్‌రావు, మాజీ ఎంపీటీసీ పల్లేటి ఈశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ తాలుకా కార్యదర్శి దశరథరామిరెడ్డి, జిల్లా కార్యదర్శి శశికాంత్‌రెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ నాగేశ్వరరెడ్డి, నాయకులు రమణారెడ్డి, షఫి తదితరులు పాల్గొన్నారు.

రవీంద్రారెడ్డిని బలపరచండి

సింహాద్రిపురం : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని బలపరచాలని మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ రామ్మోహన్‌రెడ్డిలు కోరారు. శనివారం మండల పరిధిలోని రావులకొలను, అహోబిలం, సుంకేసుల, తెలికి, జంగంరెడ్డిపల్లె, దేవతాపురం గ్రామాల్లో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాయకులు బీఎన్ బ్రహ్మానందరెడ్డి, భాస్కర్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, వినోద్‌కుమార్‌రెడ్డి, జగదీశ్వరరెడ్డి, అనిల్‌రెడ్డి, రవి, శివకోటిరెడ్డి, బాబురెడ్డి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో గెలిపించండి

లింగాల : ఎమ్మెల్సీ ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ తరపున పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు ఎం.బాబురెడ్డి కోరారు. శనివారం లింగాలలో వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల నాయకులు సారెడ్డి చంద్రశేఖరరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, భాస్కర్ రెడ్డి, కర్ణా రమేష్‌కుమార్‌రెడ్డి, నాగేంద్రారెడ్డి, సారెడ్డి శివప్రసాద్‌రెడ్డి, వివకుమార్‌రెడ్డి, నాగభూషణంరెడ్డి, అంకాల్‌రెడ్డి, ఎ.వి.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



పట్టభద్రుడిని ఓటు అభ్యర్థిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల నాయకులు



పట్టభద్రుడిని ఓటు అభ్యర్థిస్తున్న రాష్ట్ర డైరెక్టర్లు రవీంద్రారెడ్డి, సురేష్‌రెడ్డి



రవీంద్రారెడ్డికి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఎర్రగుంట్లలో ప్రచారం

ఎర్రగుంట్ల : వెన్నపూస రవీంద్రారెడ్డికి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ ఎం హర్షవర్ధన్‌రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి ఎం. సురేంద్రనాథ్‌రెడ్డిలు తెలిపారు. శనివారం ఎర్రగుంట్లలో ప్రచారం నిర్వహించారు. యర్రగుంట్ల వ్యవసాయ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హోమాలు

వల్లూరు: వల్లూరు, కమలాపురం మండలాల సరిహద్దున పాపాఘ్ని నది తీరాన మాచిరెడ్డిపల్లెలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజైన శనివారం వివిధ హోమాలను నిర్వహించారు. ఉదయం స్వామి వారికి అభిషేకాలు , విశేష పూజలను నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం వేద పండితుల ఆధ్వర్యంలో ప్రధాన కలశ స్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అగ్ని ప్రతిష్ఠ చేసి హోమాలను జరిపారు., సాయంత్రం సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం, చతుష్టానార్చన కార్యక్రమాలను చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పుత్తా నరసింహారెడ్డి దంపతులు, పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి దంపతులు, వివిధ గ్రామాల నుంచి తరలి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

నేడు ప్రముఖ వైద్య నిపుణుల రాక

పులివెందుల : పట్టణంలోని స్థానిక భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(గంగిరెడ్డి ఆసుపత్రి)కి ఆదివారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. న్యూరో సర్జన్ డాక్టర్ క్రాంతి కుమార్, చర్మవ్యాధుల వైద్య నిపుణురాలు డాక్టర్ ఎస్.సౌజన్య, కార్డియాలజిస్టు డాక్టర్ హితేష్ రెడ్డి, మానసిక వైద్య నిపుణరాలు డాక్టర్ హరిత, సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ డి.వి.నారాయణరెడ్డి ఆయా వ్యాధులతో బాధ పడే వారిని పరీక్షించి వైద్య సేవలు అందజేస్తారన్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963170177, 08568286189 అనే ఫోన్ నంబర్లలో సంప్రదించాలన్నారు.

టీకాలతో వ్యాధుల నుంచి రక్షణ

జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి నాగరాజు

వేంపల్లె : చిన్నారులు రోగాల బారినపడకుండా ఉండాలంటే తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని.. అప్పుడే వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి నాగరాజు పేర్కొన్నారు. శనివారం వేంపల్లెలో 1, 7, 8 సచివాలయాల పరిధిలోని సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుట్టిన బిడ్డ నుంచి 16ఏళ్ల వరకు పలు విడతలుగా ప్రభుత్వం ఉచితంగా టీకాలు పంపిణీ చేస్తోందన్నారు. తల్లిదండ్రులు కూడా తమ బిడ్డల ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతూ నిర్దేశించిన కాలమానిని ప్రకారం టీకాలు వేయించాల్సిన అవసరం ఉందన్నారు. చిన్న పిల్లలకు టీకాలు వేయడంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చూపించినా అది వారి భవిష్యత్ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆదేశాల మేరకు తాళ్ల పల్లె పీహెచ్‌సీలో వైద్యులు డాక్టర్ నిజాముద్దీన్, హెల్త్ ఎడ్యుకేటర్ షఫివున్నీసాలు స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ స్వాతిసాయి, వైద్య సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

చిన్నపిల్లల టీకాల కార్యక్రమం తనిఖీ

పులివెందుల రూరల్ : పట్టణంలోని ఎర్రగుడిపల్లె, జెండామాను వీధి ప్రాంతాలలో జరుగుతున్న చిన్న పిల్లల టీకాల కార్యక్రమాన్ని ఆదివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి నాగరాజు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన టీకాలు వేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏ వ్యాధికి ఏ టీకాలు వేయాలి, వేసిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాల గురించి ఏఎన్ఎంలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణులను కలిసి వారికి అందుతున్న సేవలపై కూడా విచారించారు. విధి నిర్వహణలో ఏదైనా తప్పిదం జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో డాక్టర్ వై.ప్రదీప్, జిల్లా వైద్య సిబ్బంది మౌనిరెడ్డి, రెడ్డయ్య, ప్రసాద్‌ల తోపాటు వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



టీకాల కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి నాగరాజు

భక్తుల కొంగు బంగారం.. గంగమ్మ తల్లి

- నేడు చిన్నకుడాల గంగమ్మ తిరునాల
- అమ్మవారి రథోత్సవం
- ఏర్పాట్లలో ఆలయ కమిటీ

లింగాల : భక్తుల కొంగు బంగారంగా పేరుగాంచిన చిన్నకుడాల గంగమ్మ తిరునాల ఆదివారం నిర్వహించనున్నారు. ఈమేరకు ఏర్పాట్లను ఆలయ కమిటీ నిర్వహిస్తోంది. మండలంలోని పెద్దకుడాల, చిన్నకుడాల గ్రామాల్లో వెలసిన గంగమ్మ దేవత ఆలయంలో తిరునాల నిర్వహిస్తున్నారు. ఆలయాల చరిత్రలోకి వెళితే పూర్వం చిన్నకుడాల, పెద్దకుడాల అనే గొర్రెల కాపరులు ఇక్కడికి వలస వచ్చి గొర్రెలను మేపుకునేవారు. ఈ గ్రామాల మధ్యలో ఉన్న మోతకల వంకలో ఎంతటి కరువు కాటకాలు వచ్చినా నీరు పుష్కలంగా ఉండేది. అందువల్ల వంకకు అటువైపు చిన్నకుడాల, ఇటువైపు పెద్దకుడాల స్థిర నివాసం ఏర్పరుచుకున్నారు. వారి కులదైవమైన గంగమ్మ దేవతలను ప్రతిష్ఠించుకున్నారు. వారి పేర్లతోనే నేడు చిన్నకుడాల, పెద్దకుడాల అనే గ్రామాలు వెలిశాయి. నాటి నుంచి ఆయా గ్రామాల్లో మహా శివరాత్రి తర్వాత వచ్చే రెండవ ఆదివారం గంగమ్మ తిరునాల నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.



సర్వాంగ సుందరంగా పెద్దకుడాల గంగమ్మ దేవాలయం

మహా శివరాత్రి రోజున కంకణ ధారణ

మహాశివరాత్రి రోజున ఆయా ఆలయాలలో అమ్మవారికి ఆభరణాలు అలంకరించి తిరునాలకు అంకుర్పారణ చేశారు. ఆలయాల కమిటీ చైర్మన్ల ఇళ్ల నుంచి అమ్మవారి ఆభరణాలు తీసుకొని డప్పు వాయిద్యాల మధ్య అంగరంగ వైభవంగా ఆలయాలకు తీసుకొచ్చి అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అదే రోజు ఆలయాల ధ్వజ స్థంభాలపై అఖండ జ్యోతిని వెలిగిస్తారు. ఆ రోజు నుంచి తిరునాల ముగిసేవరకు జ్యోతి ఆరిపోకుండా కాపాడుతూ వస్తారు. అదేవిధంగా ప్రతిరోజు ఉదయం, సాయంత్రం డప్పు వాయిద్యాల మధ్య అమ్మవారిని తిరునాలకు మేలుకొల్పుతారు.

దినదినాభివృద్ధి చెందుతున్న ఆలయాలు



ప్రత్యేక అలంకరణలో పెద్దకుడాల గంగమ్మ దేవత

భక్తుల కోరికలు తీరుస్తున్న గంగమ్మ దేవాలయాలు అదే రీతిలో భక్తుల సహాయ సహకారాలతో దినదినాభివృద్ధి చెందుతున్నాయి. ఈ ఏడాది పెద్దకుడాల గ్రామంలోకి వెళ్లే ముఖద్వారం వద్ద పాడా నిధులతో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పి.వి.సుబ్బారెడ్డి స్వాగత ద్వారం నిర్మించారు.

నేడు అమ్మవారి రథోత్సవం

తిరునాల రోజు గంగమ్మ అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలి రానున్నారు. తిరునాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చేసుకోకుండా ఉండేందుకు ఎస్ఐ హృషికేశవరెడ్డి ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ జయచంద్రారెడ్డి తెలిపారు.

ప్రకృతి వ్యవసాయం ద్వారా అధిక దిగుబడులు

ఏఓ రాజేంద్రప్రసాద్

వేంపల్లె : ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు సాగు చేయడంవల్ల అధిక దిగుబడులతోపాటు మంచి ఆదాయం పొందవచ్చని మండల వ్యవసాయాధికారి రాజేంద్రప్రసాద్ రైతులకు సూచించారు. శనివారం మండల పరిధిలోని తాళ్లపల్లె రైతు భరోసా కేంద్రంలో సుస్థిర వ్యవసాయ కేంద్రం ఆధ్వర్యంలో సీఎస్ఏ వ్యవసాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ లక్ష్మీగాయత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ విత్తనం కొనుగోలు నుంచి పంట కోతల వరకు రైతులకు కావాల్సిన అన్ని రకాల సేవలను రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తున్నామన్నారు. ప్రభుత్వంతోపాటు సీఎస్ఏ సంస్థ అందిస్తున్న అన్ని పథకాలను రైతులు ఉపయోగించుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పంటలను సాగు చేసి పెట్టుబడి తగ్గించుకుని మంచి ఆదాయంతోపాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. వ్యవసాయంలో రైతులు ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యల పరిష్కారం కోసం కిసాన్ మిత్ర హెల్ప్‌లైన్ 8500983300 అనే ఫోన్ నంబర్‌ను ఏర్పాటు చేసి రైతులకు సేవలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీఎస్ఏ ప్రోగ్రాం ఆఫీసర్ రామాంజనేయులు, కిసాన్ మిత్ర భాస్కర్, ఎంపీఈఓల చైర్మన్లు స్వామిరెడ్డి, మల్లీశ్వరమ్మ, నాగన్న, బీసీఓ నాగవేణమ్మ, సీఈఓ రాజారెడ్డి, గంగా భవాని, శ్రీకాంత్, శ్రీవాణి, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాజేంద్రప్రసాద్

ఆర్టీపీపీలో ఘనంగా భద్రతా దినోత్సవం

ఎర్రగుంట్ల : రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు(ఆర్టీపీపీ)లో శనివారం 52వ జాతీయ భద్రతా దినోత్సవం ఆర్టీపీపీ సీఈ మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. సీనియర్ పర్యవేక్షణ అధికారి సోమశేఖర్‌రెడ్డి జెండాను ఊపి ర్యాలీ ప్రారంభించారు. అనంతరం సేఫ్టీ అధికారి సంతోష్‌కుమార్ అందరితో భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఎస్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ బాషా మాట్లాడుతు కార్మికులు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలు జరగవన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాక్టరీ మేనేజర్ ఎస్ సిద్దయ్య , పర్యవేక్షణ అధికారి రవికుమార్, ఆర్ఐ రమేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రామక్రిష్ణ, ఆర్ఐ ఏడీఎఫ్ సత్యనారాయణ, సీనియర్ కెమిస్ట్ కృష్ణారెడ్డిలతో పాటు కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

నేడు ఉచిత గుండె వైద్య శిబిరం

సింహాద్రిపురం : మండల కేంద్రమైన సింహాద్రిపురం వివేకానంద హైస్కూలు పాఠశాలలో ఆదివారం మార్కెట్ యార్డు చైర్మన్ వెన్నపూస రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో గుండె నొప్పి, గుండె దడ, ఆయాసం, కళ్లు తిరగడం, గుండెలో మంట కలగటం, ఛాతిలో బరువుగా ఉండటం, నిద్రలో ఆయాసం వచ్చి లేచి కూర్చోవడం, కాళ్లు వాపు రావడం, చమటలు పట్టడం తదితర జబ్బులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఇతర వివరాలకు 8886665620, 9100888057 అనే ఫోన్ నంబర్లలో సంప్రదించాలన్నారు.

రేపు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు

పులివెందుల టౌన్ : పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఆవరణంలో సోమవారం కడప నెహ్రూ యువ కేంద్రం, స్నేహిత అమృతహస్తం సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థినులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నట్లు సేవా సమితి అధ్యక్షుడు రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ విద్యార్థినులకు 'వివిధ రంగాలలో అత్యున్నత స్థాయికి ఎదిగిన ఎవరైనా ఇద్దరు మహిళల' గురించి వ్యాసరచన , డిగ్రీ విద్యార్థినులకు 'మహిళలపై హింసను అంతం చేయడం ఎలా?' అనే అంశంపై ఉపన్యాస పోటీలు ఉంటాయన్నారు. విద్యార్థినులు ఈనెల 5 లోపు 9966509364 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

ప్రభుత్వ నిబంధనల మేరకు శనగల కొనుగోలు

వీరపునాయునిపల్లె : ప్రభుత్వ నిబంధనల మేరకు బుడ్డ శనగ విత్తనాన్ని కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు తిరుపాల్‌రెడ్డి అన్నారు. శనివారం వీరపునాయునిపల్లె మండలంలో బుడ్డ శనగ విత్తన కొనుగోలు కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. కొనుగోలులో అవకతవకలు జరుగుతున్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విత్తనాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. కమలాపురం నియోజకవర్గంలోని అన్ని మండలాల కంటే వీరపునాయునిపల్లె మండలంలో పంట నాణ్యత చాలా బాగుందన్నారు. బహిరంగ మార్కెట్ కంటే అధిక ధరతో రైతులకు మేలు చేకూరేలా మార్క్‌ఫెడ్ ద్వారా విత్తనాన్ని కొనుగోలు చేస్తుంటే ప్రభుత్వంపై బురద చల్లేలా టీడీపీ నాయకులు మాట్లాడడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, మండల వ్యవసాయ సలహాదారు భాస్కర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



బుడ్డ శనగ విత్తనాన్ని పరిశీలిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు తిరుపాల్‌రెడ్డి

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి

పులివెందుల టౌన్ : జగనన్న కాలనీలో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి అధికారులు, కాంట్రాక్టర్లకు సూచించారు. శనివారం పట్టణంలోని జేఎన్‌టీయూ వెనుకవైపు నిర్మిస్తున్న జగనన్న హౌసింగ్ కాలనీలో ఇంటి నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అలాగే ఇళ్ల నిర్మాణాలకు వాడుతున్న ఇటుకల తయారీని కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలను నాణ్యతతోపాటు సకాలంలో పూర్తయ్యేలా పనులు చేపట్టాలన్నారు. అనంతరం పట్టణంలోని పలు టిఫిన్ సెంటర్లను డీఎల్‌డీ సురేంద్రతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిషేధిత ప్లాస్టిక్ కవర్లను వాడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. స్వచ్ఛ పులివెందుల అవార్డు తేవడమే తమ లక్ష్యమన్నారు.



ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న కమిషనర్

రవీంద్రారెడ్డి గెలుపునకు సైనికుల్లా పనిచేయాలి

ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

వీరపునాయునిపల్లె : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి గెలుపునకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికలపై కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కమలాపురం నియోజకవర్గంలో భారీ మెజార్టీ సాధించామన్నారు. ప్రస్తుతం గతంలో కంటే మరింత మెజార్టీ సాధించేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్, సచివాలయ కన్వీనర్ల అధ్యక్షుడు వీరప్రతాప్ రెడ్డి, మండల కన్వీనర్ రఘునాథరెడ్డి, గృహ సారథులు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వెన్నపూసకే మొదటి ప్రాధాన్యత ఓటు

మైలవరం (జమ్మలమడుగు రూరల్) : పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ధన్నవాడ మహేశ్వరరెడ్డి కోరారు. శనివారం మైలవరం మండలంలోని దొమ్మరనంద్యాల గ్రామంలో వెన్నపూసకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ రమణారెడ్డి, శివగురివిరెడ్డి, దొడియం విష్ణువర్ధన్‌రెడ్డి, హాజీ బాషా, అబ్దుల్, లక్ష్మీరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, ధర్మేంద్ర, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

'వెన్నపూస'తోనే సమస్యల పరిష్కారం

చెన్నూరు : నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఓటర్లు ఈ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ బలపరుస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలని ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ తెలిపారు. శనివారం ఆయన చెన్నూరులో విలేకరులతో మాట్లాడారు. విద్యావంతుడు ,మృదు స్వభావి వెన్నపూస రవీంద్రారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పట్టభద్రులైన ఓటర్లు టీడీపీ మోసపూరిత మాటలను నమ్మకుండా ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలు, పాలనా తీరును చూసి ఈ ఎన్నికల్లో వెన్నపూస రవీంద్రారెడ్డికి అండగా నిలవాలని కోరారు.ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ఆర్, మండల కో ఆప్షన్ మెంబర్ వారిష్, సర్పంచ్ తుంగ చంద్రశేఖర్ యాదవ్, ఎంపీటీసీలు రఘురాంరెడ్డి, నాగిరెడ్డి, సాదిక్ అలీ, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరులో విస్తృత ప్రచారం

చెన్నూరు : చెన్నూరులోని కొత్త గాంధీనగర్, అరుంధతినగర్‌తోపాటు మండలంలోని రామనపల్లి, కొండపేటలలో సర్పంచ్ తుంగ చంద్రశేఖర్ యాదవ్, శ్రీనివాసులురెడ్డి, కిరణ్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు పర్యటించి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ బలపరుస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డికి తమ ప్రథమ ప్రాధాన్యత ఓటును వేసి అధిక మెజార్టీతో గెలపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు దిలీప్‌రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆర్‌వీఎస్ఆర్, సర్పంచ్ సిద్దిగారి వెంకట సుబ్బయ్య, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, శ్రీనివాసరాజు, ఎర్రసాని నిరంజన్‌రెడ్డి, మైనార్టీ నాయకులు అన్వర్ బాష, అబ్దుల్ రబ్, గంగాధర్, వారిస్, జుమన్, డాక్టర్ చాన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

కమలాపురం : వైఎస్సార్ సీపీ బలపరచిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులైన వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డిలను గెలిపించాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, డీసీసీబీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజుపాళెం సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ సుమిత్రా రాజశేఖర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు చెన్నకేశవరెడ్డి కోరారు. శనివారం కమలాపురం మండలంలోని నల్లింగాయపల్లె, అగస్తలింగాయపల్లె, జె.కొత్తపల్లె గ్రామాల్లో తిరిగి గ్రాడ్యుయేట్లు, ఉపాధ్యాయులను కలసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, ఆంజనేయరెడ్డి, శివారెడ్డి, రామలక్ష్మీరెడ్డి, దాసరి సురేష్, మర్రి సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే ప్రచారం

కొండాపురం : మండలంలో ఆదివారం జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి వైఎస్సార్ సీపీ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి గెలుపు కోసం ప్రచారం చేయనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు చింతరాజారెడ్డి తెలిపారు. మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

నేడు ముద్దల పండుగ

వీరపునాయునిపల్లె : మండలంలోని మొయిళ్లచెరువు, కొమ్మద్ది, అంకిరెడ్డిపల్లె, బసిరెడ్డిపల్లె, పాయసంపల్లె గ్రామాల్లో ఆదివారం ముద్దల పండుగను నిర్వహించనున్నారు. ప్రతి ఏడాది మహాశివరాత్రి పండుగ తరువాత వచ్చే రెండవ ఆదివారం ఈ పండుగను నిర్వహిస్తారు. ఇప్పటికే ఆయా గ్రామాల్లో ముద్దల పండుగ సందడి నెలకొంది.

మంచి ఆహారపు అలవాట్లు అవసరం



అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

పులివెందుల రూరల్ : పిల్లలు మంచి ఆహారపు అలవాట్లు అలవరుచుకోవాలని జేఎన్‌టీయూ ప్రిన్సిపల్ వసుంధర పేర్కొన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దరంగాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జేఎన్‌టీయూ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆరోగ్య భద్రత, ఆహార అలవాట్లు, ఆడపిల్లల భద్రత గురించి అవగాహన నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ పి.మనీష, అధ్యాపకుడు మాధవరెడ్డి, హెడ్మాస్టర్ జాన్ సుందర్‌రాజు పాల్గొన్నారు.